01ATP17F_01ATP17F.qxd 17-09-2024 PM 10:52 Page 1





అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 18 సెప్టెంబర్ 2024 పేజీలు : 04


## కేంద్ర రైల్వే మంత్రికి ధన్యవాదాలు

**- అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణ**

**అనంతపురం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త బ్యూరో**



మాట్లాడుతున్న ఎంపి అంబికా లక్ష్మినారాయణ

గత పార్లమెంట్ సమావేశంలో జిల్లాకు చెందిన మన ప్రాంత వాసుల చిరకాల కోరిక అయినటువంటి బెంగుళూరుకు రైలు సౌకర్యం కల్పించవలసిందిగా కేంద్ర రైల్వే మంత్రికి అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణ విజ్ఞప్తి చేశారు. ఎంపి విజ్ఞప్తి మేరకు కేంద్ర రైల్వే మంత్రి స్పందించి రైలును అనంత పురంకు పొడిగించినందుకు ఎంపి సర్వదా కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో ఏళ్లగా అనంతపురం ప్రజలు ఎదురు చూస్తున్న పుట్టపర్తి-బెంగుళూరు ప్యాసింజర్ రైలు నెంబర్ 06515/06516ను అనంతపురం వరకు పొడిగించినందుకు రైల్వే మంత్రికి ఎంపి ధన్యవాదాలు తెలిపారు.

## నివేదికలు సిద్ధం చేయండి

**- ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ**



**మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ**

**శింగనమల, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లోని సాగునీరు, తాగునీరు సమస్య పరిష్కారానికి నివేదిక సిద్ధం చేయాలని ఎమ్మెల్యే బండారు శ్రావ ణిశ్రీ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కేం ద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియో జక వర్గంలోని తాగు,సాగునీటి సమస్యపై అధికారులతో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ అధికారులతో మాట్లాడుతూ.. మండలాలలో సాగునీటి గురించి రైతులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అవసరమైన నివేదిక సిద్ధం చేయాలని తెలిపారు.

## ఏపి ఎంఐపి పథకంపై కలెక్టర్ సమీక్ష సమావేశం

**అనంతపురం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త బ్యూరో**



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ ఏపిఎంఐపి పథకంపై మంగళవారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో దేశంలో ప్రథమ స్థానంలో ఉండటానికి కావలసిన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. 2024వ సంవత్సరంకు గాను ఉద్యాన శాఖ డైరెక్టర్ శ్రీనివాసులు అనంత పురం జిల్లాకి 37,500 హెక్టార్లు విస్తీర్ణంకి డ్రిప్, స్ప్రింక్లర్స్‌ను రాయితీపైన రైతులకు అందించడానికి నర్ధేశకాలు జారీ చేశారు. ఇప్పటి వరకు 48099 హెక్టర్లు విస్తీర్ణంకి 33331 మంది రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రాలు వద్ద ఆధార్ బయోమెట్రిక్ విధానం ద్వారా నమోదు చేసుకున్నారు. జిల్లాలో 28 డ్రిప్ కంపెనీలు డ్రిప్, స్ప్రింక్లర్స్ పంపిణీ చేయడానికి ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుని పని చేస్తున్నారు. త్వరలో కలెక్టర్ వారి ఆదేశాల మేరకు రిజిస్ట్రేషన్ తరువాత చర్యలు అయినా ప్రాథమిక విచారణ, బెంచ్ మార్క్ సర్వే, ఎస్టిమేషన్ మొదలు పెట్టడం జరుగుతుందని కంపెనీ ప్రతినిధులు తెలియజేశారు. అలాగే రైతులు వాటా సొమ్ము డిజిట్ పేమెంట్ విధానంలో చెల్లించడానికి అనుమతి ఇవ్వడం జరుగుతుంది. జిల్లాలో ఉన్న అర్హత గల ప్రతి రైతును ఈ పథకం క్రింద తీసుకు రావాలని జిల్లాలో ఉన్న వ్యవసాయ, ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారు. జిల్లాలో ఉన్న మారుమూల గ్రామాలు వరకు ఈ పథకం తీసుకుని పోవాలని కంపెనీ వారికి ఆదేశాలు ఇవ్వడం అయింది. నాణ్యమైన డ్రిప్ పరికరాలు, మెరుగైన సేవలు రైతులకి అందించాలి అని ఆదేశాలు ఇచ్చారు. విక్సిత్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం కింద ఏపిఎంఐపికి చెందిన 100 రోజులు యాక్షన్ ప్లాన్‌లో బాగంగా ఇచ్చిన నిర్ధేశాలు అయినా 7200 హెక్టార్స్ గడువు లోపు పూర్తి చేయాల్సి అని ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి డ్రిప్ కంపెనీ ప్రతినిధులు, జిల్లా వ్యవసాయ అధికారి ఉమా మహేశ్వరమ్మ, జిల్లా మైక్రో ఇరిగేషన్ అధికారి రఘునాథరెడ్డి, జిల్లాఉద్యాన అధికారి నరసింహరావు, అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ ఫిరోజ్ ఖాన్, పట్టు పరిశ్రమలు అధికారులు హాజరు అయ్యారు.

## పిఎం విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి



**జ్యోతి ప్రజ్వలన చేస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్**

**అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

నగరంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలోని కళ్యాణ మండపంలో విశ్వకర్మ జయంతి వేడుకలు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్, జిల్లా పరిషత్ చైర్మన్ గిరిజమ్మ, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, విజయభాస్కర్‌రెడ్డిలు హాజరై విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు, జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పిఎం విశ్వకర్మ పథకంను సద్వినియోగం చేసుకోవాలని విశ్వకర్మ ప్రోగ్రాంను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము స్టేట్‌ప్రోగ్రామ్‌గా అనంతపురం జిల్లాలోనే కాకుండా ప్రతి ఒక్క జిల్లాలో ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని గౌరవ ప్రధానమంత్రి పిఎం విశ్వకర్మ అని ఏర్పాటు చేయడం జరిగిందని, మన భారతదేశంలో వివిధ రాష్ట్రాలలో, వివిధ రకాల జాతులు, వివిధ రకాల కులాల వారు ఉన్నారని, వివిధ రకాల పనులు చేసే వారు ఉన్నారని వాటిలో ఆంధ్రప్రదేశ్‌లో పిఎం విశ్వకర్మ యోజన పథకం కింద 18 రకాలైన చేతి వృత్తుల వారికి గుర్తించడం జరిగిందని, వారికి ఆర్థిక సహాయం అందించేందుకు ఈ కార్యక్రమాన్ని 2023 సెప్టెంబర్ 17న కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. ఈ పథకం కింద ఎంపికై ప్రాథమిక శిక్షణ పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు మొదటి విడతలో రుణ సౌకర్యం అందించడం జరుగుతుందని, ఈ పథకంను సరైన రీతిలో అర్హులందరూ సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలని తెలిపారు. శిక్షణ పొందే కాలంలో రోజుకు 500 రూపాయలు చొప్పున వీరికి స్టైఫండ్ ఇవ్వడం జరుగుతుందని, శిక్షణ పూర్తి తరువాత వారు సెల్ఫ్ ఎంపాయిడ్‌గా ఉండాలని వారు నేర్చుకున్న విద్యను వారి ఉపాధిగా చేసుకునే విధంగా చూడాలన్నారు. ఈ శిక్షణ పొందిన వారికి టూల్ కిట్, స్టైఫండ్, లక్ష రూపాయల రుణ సౌకర్యంతో పాటు అధునాతన పనిముట్లు, ఎలా ఉపయోగించి తమ నైపుణ్యాన్ని మెరుగు పర్చుకోవాలన్నాది తెలియజేయడంతోపాటు, కేంద్ర ప్రభుత్వం జారీ చేయు ధృవ పత్రం, గుర్తింపు కార్డు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలో పెద్ద ఎత్తున జరిగే విధంగా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. జిల్లాకు నిర్దేశించిన లక్ష్యం పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించు కోవాలని తెలిపారు. ముఖ్యంగా ఈ కార్యక్రమంలో ఒక పనిని గురువుల నుంచి శిష్యులకు కానీ, వంశ పారంపర్యంగా కుటుంబ సభ్యులకు, మరొకరికి నేర్పించే విధంగా కానీ లేదంటే గ్రామాల్లో మరొకరికి నేర్పించే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ గిరిజమ్మ, డిప్యూటీ మేయర్లు బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, అనంతపురం అర్బన్ తహశీల్దార్ హరికుమార్, అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్లు, రంగయ్య, గంగాద్రి, బిసి హాస్టల్ వార్డెన్ల సంఘం జిల్లా అధ్యక్షులు మారుతి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి సుజాత, కోశాధికారి ఈరన్న, వార్డెన్లు రాజశేఖర్‌నాయుడు, మాధవి, షహంతాజ్, నాగరాజు, నాయక్, ఆదిలక్ష్మి, రాజేశ్వరి, శిరీష్, విశ్వకుల వివిధ కుల పెద్దలు, విశ్వకుల ఆలయ కమిటీ సభ్యులు, విద్యార్థులు, ప్రజలు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగ అవకాశాన్నిసద్వినియోగం చేసుకోండి - ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**పుట్టపర్తి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**



జాబ్‌మేళాను ఉద్దేశించి మాట్లాడుతున్న పల్లె సింధూరరెడ్డి

ప్రతి మనిషి ఉద్యోగం పొందేందుకు ఎంతో ఆరాట పడుతుంటా దని, అలాంటి బృహత్తర అవకాశాన్ని ప్రముఖ దిగ్గజ అమరరాజ కంపెనీ అందిం చడం సంతోషించదగ్గ విషయమని పుట్టపర్తి శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పుట్టపర్తిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు అమరరాజ కంపెనీ నిర్వహించిన జాబ్ మేళాలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు పాల్గొని ఉద్యోగం కొరకు ఎంపికైన విద్యార్థులకు వారి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మా ట్లాడుతూ, ప్రపంచ దిగ్గజ కంపెనీల్లో అమర రాజ కంపెనీ ఒకటిగా నిలి చిందనీ, గ్రామీణ ప్రాంత యువతీయువకుల్లో ప్రతిభను గుర్తించి వారికి తమ కంపెనీలో ఉద్యోగ అవకాశం కల్పించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఉద్యోగానికి ఎంపికైన యువతీయువకులు ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, పుట్టపర్తి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులకు మంచి ఉద్యోగాలు కల్పించడానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని, కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి ఈ రోజు 161 మంది ఇంటర్వ్యూకు హాజరైతే వారి లో 110 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరి గిందన్నారు. నిరుద్యోగ, యువ తీయువకులకు ఉపాధి కల్పించాలన్న ఉద్దేశ్యంతో ము ఖ్యమంత్రి చంద్రబాబు నా యుడు వెనుకబడిన ప్రాం తాల్లో పరిశ్రమల ఏర్పాటుకు ప్రత్యేక దృష్టి సారించార న్నా రు. గత ప్రభుత్వంలో నిరు ద్యోగులను పట్టించుకున్న పా పాన పోలేదని, నిరుద్యో గుల శాపం కారణంగానే వైసిపి అధినేత జగన్ శాశ్వితంగా ఇం టికి సాగనంపారన్నారు. తెదేపా ప్రభుత్వం ఈ ఐదేళ్ళలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా పని చేస్తోందన్నారు. ఈ ఉద్యో గాలకు ఎంపికైన 110 మంది యువతీ యువకులు కంపెనీలో పదోన్న తులు పొంది మంచి వేతనంతో పాటు కుటుంబానికి,గ్రామానికి మంచి పేరు తెచ్చు కోవాని కోరారు. అనంరతం అమర రాజా బ్యాటరీ కంపెనీ ప్రతిని ధులు, కళ్యాణ్, చిట్టిబాబు, ఎపిడి కంపెనీ ప్రతినిధి చంద్రశేఖర్‌లు ఇచ్చిన కంపెనీ నియామక పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంఠ టిడిపి పట్టణ కన్వీ నర్ రామాంజినేయులు, పుడా మాజీ ఛైర్మన్ సుధాకర్ నాయుడు, టిడిపి జి ల్లా ప్రధాన కార్యదర్శి సామకోటి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.




## అవినీతి కమీషనర్ మాకొద్దు బాబోయ్

2>>

## నూతన గృహాలు ప్రారంభించిన ఎమ్మెల్యే

2>>















## ఘనంగా ప్రధాని నరేంద్ర మోడీ 74వ జన్మదినోత్సవవేడుకలు



కేక్ కట్ చేస్తున్న బిజేపి నాయకులు

మడకశిర సెప్టంబర్ 17 ప్రభాతవార్త



స్వీట్లు తినిపించుకొంటున్న బిజేపి నాయకులు

భారతీయ జనతా పార్టీ సేవా సప్తాహం కార్యక్రమంలో భాగంగా పట్టణ పరిధిలోని సుకన్య ఆసుపత్రి ఆవరణంలో బిజేపి రాష్ట్ర కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంఛార్జ్ ఎస్.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మంగళవారం భారతదేశ ప్రధాని నరేంద్రమోడీ 74వ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. నరేంద్రమోడి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నరేంద్రమోడీ ఆయురారోగ్యాలతో ఉండాలంటూ నరేంద్రమోడీ పేరు మీద గాయిత్రి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి ప్రజలకు పంచిపెట్టారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ నరే ంద్రమోడీ ప్రభుత్వం కరోనా సమయం నుండి 2029 వరకు ప్రతి ఒక్క లబ్ధిదారుడికి అంత్యోదయ అన్న యోజన పథకాన్ని కొనసాగిస్తున్నారని, కరోనా సమయంలో భారతదేశంలోని 140 కోట్ల మంది ప్రజలకు కరోనా వ్యాక్సిన్ ఇచ్చి కాపాడిన గొప్ప నాయకుడని అన్నారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యువజన పథకం ద్వారా దేశంలోని బడుగు బలహీన వర్గాల చేతి వృత్తుల వారికి శిక్షణ ఇస్తూ శిక్షణ సమయంలో వారికి రూపాయలు 15 వేలు ఇస్తూ వారికి పనిముట్లు కొనుగోలుకు 25పైసలు వడ్డీతో లక్ష రూపాయల వరకు రుణాలు బ్యాంకర్ల ద్వారా ఇప్పిస్తున్నారని, ప్రతి రైతుకు కిసాన్ సన్మాన్ నిధి నుంచి ప్రతి నాలుగు నెలలకొకసారి రూపాయలు 2000 చొప్పున వారి అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని ఇప్పటికే 18 విడతలను విడుదల చేసిన ఘనత నరేంద్రమోడికి దక్కుతుందని అన్నారు. అలాగే నరేంద్రమోడీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు అకర్షితులై గుడిబండ రాజన్న వారి కుటుంబ సభ్యులు బిజేపి లో చేరారు. వారికి చంద్రశేఖర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ ఎస్.హను మంతప్ప, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ చంద్రశేఖర్, టీచర్ సెల్ జిల్లా కన్వీనర్ లక్ష్మీ నారాయణ, అసెంబ్లీ కిసాన్ మోర్చా ఇంఛార్జ్ డాక్టర్ కెవిఆర్.గుప్తా, జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబిసి మంజు, జిల్లా మహిళా మోర్చాప్రధాన కార్యదర్శి విక్టోరియ రాణి, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు దొడ్డరంగేగౌడ్, సుబ్బ రాయుడు, ఉమేష్, భానుదాస్, మఠం లక్ష్మీనారాయణ, మెళవాయి నారాయ ణప్ప, విరూపాక్షి, రవీంద్ర రాజప్ప, ఎన్నప్ప, నరసింహులు, నారాయణప్ప తదితరులు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదును విజయవంతం చేయండి

- బిజెపి మండల అధ్యక్షులు ఉమేష్

గుడిబండ, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త



గుడిబండ మండల కేంద్రంలో ఈ నెల 18వ తేది బుధవారం భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బిజెపి మండల అధ్యక్షులు పళారం ఉమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 18వ తేది బుధవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు కెనరా బ్యాంక్ దగ్గర బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కావున బిజెపి పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు చేసుకోవాలని కోరుతున్నామన్నారు.

## గుడిబండలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం



స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

గుడిబండ, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఎంపిడిఓ రామారావు ఆధ్వర్యంలో అలాగే చిగతుర్పి గ్రామంలో ఎపిఎం ముత్యాలప్ప ఆధ్వర్యంలో స్వచ్ఛతహి సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాలలో ప్రజలు పరిశుభ్రతను పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. అదే విధంగా ఇంటిలో దోమలు ప్రబలకుండా ఉంచుకునేందుకు ప్రజలకు సలహాలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి నారాయణప్ప, ఎంపిటిసి వనజా శశిధర్, సిసి శాంతమ్మ, హనుమంతరాయప్ప, సచివాలయ సిబ్బంది యోగానంద, రాజేంద్ర, గిరి, గోవిందప్ప తదితరులు పాల్గొన్నారు.

## బీరువా పగలగొట్టారు.. సొమ్ములు ఎత్తుకుపోయారు

అగళి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త



బీరువాను పగలగొట్టిన దృశ్యం

మండల పరిధిలోని బొమ్మాసనపల్లి గ్రామంలో ఇంటి తాళం పగలగొట్టడంతోపాటు బీరువాను పగలగొట్టి దాదాపు 107 గ్రాముల బంగారాన్ని దొంగలు దోచుకెళ్లారని బాధితురాలు మంజుళ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. 14వ తేదిన బెంగళూరులో పని నిమిత్తం పోగా ఇదే అదునుగా చేసుకున్న దొంగలు ఇంటి తాళం పగలగొట్టారని తెలిపారు. 16వ తేది సాయంత్రం 6 గంటల సమయంలో చుట్టుపక్కల ఇంటి వారు ఫోన్ చేసి ఇంటి తాళం, బీరువా తాళం పగలగొట్టారని తెలపడంతో వెంటనే నేను ఊరికి వచ్చినట్లు మంజుళ తెలిపారు. ఇంటిలోపలకు పోయి చూడగా ఇంటి తాళంతోపాటు బీరువా తాళాన్ని పగలగొట్టి నగలను ఎత్తుకెళ్లారు. బీరువాలో నెక్లెస్ 30 గ్రాములు, గోల్డ్ చైన్ 20గ్రాములు, బ్రాస్‌లెట్ 12 గ్రాములు, ఉంగరం 10 గ్రాములవవి 2, చెవి దుద్దులు 7 గ్రాములు, సపోర్ట్ చైన్ 7 గ్రాములు, లక్ష్మీకమ్మలు 4 గ్రాములు, సిల్వర్ కాల్ చైనులు 3 జతలు, సిల్వర్ తరం తదితరాలను దొంగలు దొంగిలించారని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసి న్యాయం చేయాలని కోరింది. అదే విధంగా అదే గ్రామంలో నరసింహరాజు అనే వ్యక్తికి సంబంధించి వ్యక్తి ఇంటిలోకి చొరబడి బంగారు కమ్మలతోపాటు చెవి దుద్దులని ఎత్తుకెళ్లారని బాధితులు తెలిపారు.

## నాగదేవతలకు మండల పూజ....

కణేకల్లు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:

కణేకల్లు పట్టణం ముల్లా వీధి నందు ప్రతిష్టించిన నాగదేవతలకు 41రోజు నాగదేవతల మండల పూజా సందర్భంగా వివిధ పూజా కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. కణేకల్లు గ్రామంలో ముల్లా వారి వీధిలోన శ్రీ నాగదేవతల ప్రతిష్టాపన జరిగింది. 41మండల పూజా పూర్తి అవుతుంది. ఉదయాన్నే గంగపూజ, అభిషేకాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మిత్ర బృందం టీచర్ రాజేష్ మరియు బిటి రమేష్ మరియు కురుబ నాగరాజు, విలేఖరి గోవర్ధన్, తెలుగుదేశం టౌన్ కన్వీనర్ అనిల్ రాజేశఖర్ మంజుశెట్టి, నరేష్ తదితర ఆధ్వర్యంలో నిర్వహించారు.

## నూతన గృహాలు ప్రారంభించిన ఎమ్మెల్యే





నూతన గృహాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ

మడకశిర సెప్టంబర్ 17 ప్రభాతవార్త;

మడకశిర పట్టణం పెద్దమ్మ గుడి కాలనీలో పీఎం ఆవాస్ యోజన పథకం కింద మంజూరైన గృహాలను మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మడకశిర టిడిపి పార్టీ ఇంఛార్జ్, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌మూర్తి, మున్సిపల్ కమిషనర్ రంగస్వామి, మడకశిర పట్టణ కన్వీనర్ మనోహర్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు భక్తార్ సాబ్, లక్ష్మీనారాయణ, కౌన్సిలర్లు రాజా, ఉమాశంకర్, రమేష్, బలరాం, తిమ్మరాజు మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేకాట, మట్కా ఆడే వారిపై కఠిన చర్యలు తీసుకోండి: ఎమ్మెల్యే రాజు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజు

మడకశిర టౌన్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

మడకశిర నియోజకవర్గంలో మట్కా పేకాట ఆడించే వారిపై నా సొంత పార్టీ అయినా సరే ఏ పార్టీ అయినా సరే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఎమ్మెల్యే రాజు తెలిపారు. మంగళవారం ఆర్ అండ్ బి విశ్రాంతి భవనంలో ఎమ్మెల్యే రాజు రూరల్, అర్బన్ సిఐలు, రామారావు రాజ్‌కుమార్‌లతోపాటు ఎస్ఐలు, ఏఎస్ఐలు క ఆనిస్టేబుల్స్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో మట్కా, పేకాట ఆడేవారు ఆడించేవారు ఎంతటి వారైనా అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా పోలీసులకు సూచించారు. నా నియోజకవర్గంలో పేదలు పేకాట, మట్కా వంటి వ్యసనాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, దీనిపై కఠినంగా వ్యవహరించి పేదలకు ఆ వ్యసనాల నుంచి విముక్తి కల్పించాలన్నదే నా లక్ష్యం అన్నారు. సరిహద్దుల్లో గట్టి నిఘా ఉంచాలి, కర్ణాటక మద్యం, పిడిఎస్ రైస్, ఇసుక తదితర వాటి అక్రమాలకు అడ్డుకట్ట వేయాలి. ఈ కార్యక్రమంలో పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా గణపతుల నిమజ్జనం





ప్రత్యేక అలంకరణలో వినాయకులు

మడకశిర సెప్టంబర్ 17 ప్రభాతవార్త

మడకశిర పట్టణంలోని పలు చోట్ల ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను మంగళవారం అర్ధరాత్రి నిమజ్జన కార్యక్రమాన్ని కనుల పండుగగా నిర్వహించారు. ఉదయం నుండి వినాయకులకు ప్రత్యేక పూజలను నిర్వహించి అన్నదానం చేశారు. సాయంత్రం వినాయకులను ప్రత్యేకంగా అలంకరించిన వివిధ రకాల వాహనాలలో కూర్చోబెట్టి విద్యుత్ దీపాల అలంకరణలతో మంగళవాయిద్యాలతో నృత్యాలతో రంగులు చెల్లుకొంటూ బాణసంచాలు కాల్చుతూ పురవీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లి సమీపంలోని బావుల్లో చెరువుల్లో వినాయకున్ని నిమజ్జనం చేశారు. పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటుచేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా నిమజ్జనం జరిగేందుకు సహకరించారు.

## స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధనే మన లక్ష్యం



కార్యక్రమంలో పాల్గొన్న సచివాలయం సిబ్బంది, విద్యార్థులు

లేపాక్షి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

మహాత్మాగాంధీ కలలుగన్న స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ మన లక్ష్యంగా నిర్ణయించుకుని రోజుకు కొంత సమయం కేటాయిద్దామని ఇఒఆర్‌డి శివన్న పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన లేపాక్షిలో స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ నినాదంతో ప్రజాప్రతినిధులతో పాటు విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం లేపాక్షి బస్టాండ్‌లో మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచు ఆదినారాయణ, ఇఒఆర్‌డి శివన్నలు స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా వుండడంతో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రం చేసేందుకు కొంత సమయం కేటాయిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా మారెమ్మ దేవత ఉత్సవాలు

అమరాపురం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

మండలంలోని కెంకెర గ్రామంలో మంగళవారం వైభవంగా మారమ్మ దేవత ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా బోవికాలనీ ముఖ్యనాయకుడు టిడిపి సీనియర్ నాయకుడు వడ్డే భీమన్న ఆధ్వర్యంలో అమ్మవారి దేవాలయం నుండి ఉత్సవమూర్తిని ప్రత్యేకంగా అలంకరణ చేసి మేళతాళాలతో మారమ్మకట్ట వరకు అమ్మవారి ఉత్సవ మూర్తిని ఊరేగింపుగా తీసుకొచ్చారు. అదేవిధంగా ప్రతి ఇంటి నుండి కూడా మహిళలు అమ్మవారికి జ్యోతుల ఉత్సవాలను నిర్వహించారు. అనంతరం అమ్మవారికి కోళ్లు, పొట్టేళ్లను బలిఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాలనీపెద్దలు పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.



అమ్మవారిని ఊరేగిస్తున్న దృశ్యం

## అవినీతి కమీషనర్ మాకొద్దు బాబోయ్

- ధర్మవరంలో కమీషనర్ మల్లికార్జున రాకను వ్యతిరేకిస్తున్న టిడిపి శ్రేణులు

- మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన



మీడియాతో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ధర్మవరం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

ధర్మవరంలో గత ప్రభుత్వ హయాంలో పని చేసిన అప్పటి మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున అంతులేని అవినీతికి పాల్పడడమే కాకుండా అప్పటి ప్రజా ప్రతినిధికి విధేయుడుగా ఉండి మున్సిపల్ స్థలాలు కబ్జాలకు గురవుతున్నా.. అప్పటి అధికారి పార్టీ నాయకులకు వారి అక్రమాలకు ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలకు నరకం చూపించారని, ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా ఆయన కార్యకలాపాలు నిర్వహించారని అనేక అక్రమాలకు పాల్పడడమే కాకుండా కోట్ల రూపాయలు డబ్బులు ఆస్తులు సంపాదించడం జరిగిందని టిడిపి నాయకులు ఆరోపించారు. అలాంటి అవినీతి అధికారి బదిలీల్లో భాగంగా ప్రస్తుతం తిరిగి మళ్లీ ధర్మవరం మున్సిపాలిటీ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టడం తీవ్ర విమర్శలకు దారి తీసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఉదయం మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్న కమిషనర్ మల్లికార్జునను అడ్డుకుంటామని విధుల నుంచి సెలవుపై వెళ్లాలని డిమాండ్ చేస్తూ ఎత్తున టిడిపి పార్టీ శ్రేణులు మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. కమిషనర్ మల్లికార్జున విధులకు హాజరు అయితే పరిస్థితి తీవ్రంగా ఉంటుందని పార్టీ శ్రేణులు హెచ్చరిస్తూనే కార్యాలయం వదద ఆందోళన నిర్వహించారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి ఆందోళన నిర్వహిస్తున్న టిడిపి శ్రేణులతో చర్చించి ప్రభుత్వ పాలసీ విధానం అమలు చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఉన్నతస్థాయి అధికారులతో స్థానిక ప్రజా ప్రతినిదులతో చర్చించి నిర్ణయం తీసుకుంటారని తెలపడంతో ఆందోళన విరమించారు.

## ప్రజలు సహకారంతోనే పట్టణ పరిశుభ్రత సాధ్యం



స్వచ్ఛతహీ సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

ధర్మవరం రూరల్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

పట్టణ పరిశు భ్రతకు ప్రజల సహకారాలు ఎంతో అవసరమని బిజెపి మంత్రి కార్యాలయం హరీష్‌బాబు, టిడిపి పట్టణ అధ్యక్షులు పరిసే సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలో స్వచ్ఛతహి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని పలు కూడలిలో ఫ్లెక్సీలు పట్టుకుని ర్యాలీ నిర్వహించి మానవహారం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తమ ఇళ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటూ చెత్తను కచ్చితంగా చెత్తకుండీలోనే వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి పురుషోత్తం గౌడ్, టిడిపి నాయకులు భీమనేని ప్రసాద్‌నాయుడు, చీమల రామాంజి, బిజెపి నాయకులు గూండా పుల్లయ్య,సాకే ఓబులేసు, జింక చంద్రశేఖర్, రామాంజినేయులు, మున్సిపల్ శానిటరీ ఇన్స్‌పెక్టర్ శ్యామ్ సన్, కేశవ, ఏఈ, ప్రతాప్, కేశవ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ధర్మవరం రూరల్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

నులిపురుగుల దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని 20 గ్రామ పంచాయితీలలో స్వచ్ఛతహి సేవా కార్యక్రమాలను ఎంపిడిఓ అబ్దుల్ నబి నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రతే ఆరోగ్యం ఉంటుందని తెలిపారు. అదే విధంగా పాఠశాలలో నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రావల చెరువు విస్తరణ అధికారి, రేగాటి పల్లిలో మండల విద్యాధికారి, పోతులకుంటలో మండల విద్యాశాఖ అధికారి, అసిస్టెంట్ ఇంజినీర్లు, సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతా హీ సేవ లో భాగస్వాములు అవ్వండి



ముష్టూరులో ర్యాలి నిర్వహిస్తున్న విద్యార్దులు, అధికారులు

బత్తలపల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

గ్రామాలలోని ప్రజలందరూ స్వచ్ఛతా హీ సేవ 2024 కార్యక్రమంలో భాగ స్వాములు కావాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. మంగళవారం మండలం లోని అన్ని పంచాయితీలలోనూ స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్బంగా స్వచ్ఛతపై అవగాహనను ర్యాలీలు, మానవహరాల రూపంలో ఆయా ప్రభుత్వ పాఠశాలల విద్యార్దులు, సచివాలయ ఉద్యోగులు, వైద్య ఆరోగ్య సిబ్బంది, మహిళా సంఘాలు, ప్రజా ప్రతినిధులు పాల్గొని కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా వుంచుకోవాలన్నారు. దిబ్బలను ఊరికి దూరంగా వేసుకోవాలని, పరిశరాల పరిశుభ్రతగా వుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డీ దివాకర్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ వరలక్ష్మి, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ జయంతి నిర్వహించుకోవడం హర్షించదగ్గ విషయం



ఎమ్మెల్యేకు విశ్వకర్మ చిత్రపటాన్ని బహూకరిస్తున్న విశ్వబ్రాహ్మణ ప్రతనిధులు

పుట్టపర్తి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

సృష్టికర్త బ్రహ్మ అయితే విశ్వకర్మ సమాజాన్ని తయారు చేశారని, తన కళా ప్రదర్శనతో సర్వ దేవతామూర్తులను సృష్టించారని అలాంటి విశ్వకర్మ జయంతిని రాష్ట్ర ప్రభుత్వ అధికారికంగా నిర్వహించుకోవడం హర్షించదగ్గ విషయమని పుట్టపర్తి శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం విశ్వకర్మజయంతి సందర్భంగా జిల్లా కలెక్టరేట్‌లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక హాలు నందు ఎమ్మెల్యే పల్లెసింధూర రెడ్డితో పాటు సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్, బిసి సంక్షేమ శాఖ అధికారి నిర్మలజ్యోతివిశ్వ బ్రాహ్మణ ప్రతినిధులతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సమాజంలో ఏ వర్గం వారు ఏ వృత్తి నిర్వహించాలి, ఆ వృత్తివల్ల ఎలాంటి ఉపయోగం కలుగుతుందో వేలాది సంవత్సరాల క్రితమే విశ్వకర్మ వాటిని ప్రజలకు తెలియజెప్పడం గొప్ప చరిత్ర అన్నారు. విశ్వకర్మ రూపొందించిన ఆకృతులను మనం ఇంకా ఉపయోగిస్తుండడం గర్వకారణమన్నారు.

## ఎస్‌పిని మర్యాదపూర్వకంగా కలసిన కదిరి నూతన డిఎస్‌పి

పుట్టపర్తి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



ఎస్‌పికి పూలమొక్క అందిస్తున్న కదిరి నూతన డిఎస్‌పి శివన్నారాయణ

శ్రీసత్యసాయిజిల్లా ఎస్‌పి వి.రత్నను కదిరి సబ్ డివిజన్‌కు నూతన డిఎస్‌పిగా బాధ్యతలు స్వీక రించి శివన్నారాయణ మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఎస్‌పిఛాంబర్ నందు ఎస్‌పి వి.రత్నకు పూల మొక్కను అందించి పరిచయం చేసు కున్నారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ, సబ్ డివిజన్ పరిధిలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా చర్యలు తీసుకోవాలని, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలని ఆదేశించారు.

## మంచినీటి కోసం రోడ్డెక్కిన మహిళలు



బత్తలపల్లి కూడలిలో ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న మహిళలు

బత్తలపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

సత్యసాయి నీరు. పంచాయితీ నీరు రాకపోవడంతో మండలకేంద్రంలోని ఎస్సీ కాలనీ, యల్లమ్మ కాలనీ మహిళలు ఖాళీ బిందెలతో రోడెక్కారు. మంగళవారం ఆయా కాలనీలకు చెందిన మహిళలు ఖాళీ బిందెలతో నాలుగురోడ్ల కూడలికి చేరుకుని నిరసన వ్యక్తం చేశారు. దీంతో ఏఎస్ఐ సోమశేఖర్ మూర్తి, కానిస్టేబుల్ నాగరాజులు మహిళలతో మాట్లాడుతూ ఇక్కడ నిరసన వ్యక్తం చేయడం వలన ప్రయోజనం లేదని, ట్రాఫిక్ ఇబ్బందులు తప్పా, అధికారుల వద్దకు వెళ్లి నిరసన తెలపాలని మహిళలకు సూచించారు. సిపిఐ కాటమయ్య ఆధ్వర్యంలో పలువురు మహిళలు ఎంపిడిఓ కార్యాలయానికి చేరుకుని కార్యాలయం ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈఓఆర్డీ దివాకర్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ వరలక్ష్మిలు మహిళల సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సత్యసాయి కార్మికులు సమ్మెలోకి వెళ్లడం, పంచాయితీ బోర్లు మరమ్మత్తులకు గురవడంతో నీటి సరఫరాకు ఇబ్బందులు వస్తున్నాయన్నారు. మహిళలు మాట్లాడుతూ నెలరోజులుగా నీటి సమస్య వుందని, నీటి కోసం ఎక్కడికి వెళ్లినా తిప్పలు తప్పడం లేదని, పండుగకైనా బోర్లు మరమ్మత్తులు చేయించి నీటి సమస్య తీర్చాలని అధికారులను కోరారు.

## ఘనంగా ప్రధాన మంత్రి నరేంద్రమోదీ జన్మదిన వేడుకలు



ప్రధాని నరేంద్రమోదీ పుట్టిన రోజు వేడుకలను నిర్వహిస్తున్న బిజేపి నాయకులు

చెన్నేకొత్తపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

భారత ప్రధాని నరేంద్రమోదీ 75వ పుట్టినరోజు వేడుకలు, మండల కేంద్రమైన చెన్నేకొత్తపల్లిలో మంగళవారం బిజెపి మండల నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భారతదేశ ప్రధాని నరేంద్రమోదీ పుట్టిన రోజు పురస్కరించుకుని ముందుగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశ్వారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. నరేంద్రమోదీ దేశానికి మంచి పరిపాలన అందించి ఆయురారోగ్యాలతో కలకాలం జీవించి దేశాన్ని ప్రంచంలో అగ్రగామిగా నిలపాలని, ఆయన మరెన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జిలకర ఆంజినేయులు,మండల అధ్యక్షులు శివమూర్తి, మండల ప్రధాన కార్యదర్శిచంద్రశేఖర్‌రెడ్డి, కిసాన్ మోర్చ అధ్యక్షులు నారాయణరెడ్డి, ఎస్‌సి మోర్చా సత్యం, రాప్తాడు సోషియల్ మీడియా కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, కార్యకర్తలు సాయిరాం, మట్టా నాగిరెడ్డి, విశ్వహిందూ పరిషత్ మూడు మండలాల అ ధ్యక్షులు గాండ్ల గోవిందరాజులు, ఏపి టిడిపి గాండ్ల సాధికార సమితి సభ్యులు గార్లదిన్నె భాస్కర్, మాజీ ఎంపిటిసి టిడిపి సుబ్బారాయుడు, జనసేన మండల కన్వీనర్ ఇటి కోటి క్రాంతికుమార్, నంద్యాల డాక్టర్ వెంకటరామిరెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కేబుల్ వైరు, స్టాటర్లు చోరీ

బత్తలపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

మండలంలోని ఓబుళాపురం పంచాయితీకి సంబంధించిన స్కీం బోర్ల కేబుల్ వైరు, స్టాటర్లను గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు. ఓబుళాపురం పంచాయితీ ప్రజలు తెలిపిన వివరాల మేరకు రామాపురం, కోడేకండ్ల గ్రామాల వద్ద మూడు స్కీం బోర్లను ఏర్పాటు చేశారు. వాటికి సంబంధించిన కేబుల్‌వైరు, స్టాటర్లను సోమవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారన్నారు. దీంతో తాగునీరు దొరక్క ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఈ చోరీతో రూ. 20వేల వరకు నష్టం వాటిల్లినట్లు తెలిపారు. అధికారులు స్పందించి వెంటనే స్కీం బోర్లకు కేబుల్, స్టాటర్లు అమర్చాలని కోరారు. అదేవిధంగా మండలకేంద్రంలోని 10మంది రైతులకు చెందిన మోటార్ల వద్ద సైతం కేబుల్‌వైరు చోరీ జరిగినట్లు రైతులు తెలిపారు.





రామాపురం, కోడేకండ్ల వద్ద వైరు చోరీ చేసిన దృశ్యాలు

06ATP17_06ATP17.qxd 17-09-2024 PM 11:23 Page 1



## స్వచ్ఛత యే సేవా కార్యక్రమం అందరి బాధ్యత




ర్యాలీ ప్రారంభిస్తున్న డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జయరామిరెడ్డి

**కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

స్వచ్ఛత యే సేవా కార్యక్రమం ద్వారా జాతిపిత మహాత్మాగాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యంతో పాటు స్వచ్ఛత భారతదేశాన్ని చూడాలన్న అకాంక్షను నెరవేర్చడంలో ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జయరామిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కళాశాల ప్రార్థనా కార్యక్రమం అనంతరం స్వచ్ఛత యే సేవా కార్యక్రమాన్ని ప్రజల్లో అవగాహన పెంచేందుకు (ఎన్ఎస్ఎస్) జాతీయ సేవా పథకం కార్యకర్తల ర్యాలీ కార్యక్రమాన్ని జండాఊపి ప్రారంభించారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించి పట్టణ ప్రధాన కూడలి టీ సర్కిల్‌లో మానవ హారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ కో-అర్డినేటర్లు మాట్లాడుతూ స్వచ్ఛత యే సేవా కార్యక్రమాన్ని ఈనెల 17వ తేది నుండి మహాత్ముడు గాంధీ జయంతి అక్టోబర్ 2 వరకూ కొనసాగిస్తామని, ఈ కార్యక్రమం విజయం కోసం ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో-అర్డినేటర్లు డాక్లర్ రవిశంకర్, డాక్టర్ శ్రీదర్ కోనంకి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గురుమోహన్, సధాకర్, ఈశ్వర్‌రెడ్డి, గణేష్, పలువురు మహిళా విద్యార్థులు పాల్గొన్నారు.

## అంతర్‌రాష్ట్ర దొంగ అరెస్టు

**బెలుగుప్ప, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**



వివరాలను వెల్లడిస్తున్న సిఐ ప్రవీణ్‌కుమార్

బెలుగుప్ప మండల పరిధిలో గుండ్ల పల్లి క్రాస్‌లో ఉరవకొండ సిఐ ప్రవీణ్‌కుమార్, ఎస్ఐ శివ అంతర్‌రాష్ట్ర దొంగను గుండ్లపల్లి క్రాస్ వద్ద అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. అంతర్‌రాష్ట్ర దొంగ మూడు నెలల నుంచి కర్ణాటక, ఆంధ్ర రాష్ట్రాల్లో దొంగతనాలు చేసి 40 గ్రాముల బంగారం, 27వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఇతని పేరు బోయ పరుశురామ్ సన్/ఆఫ్ బసవంతప్ప రాణిబుద్దినీర్, హౌరా పోలీస్‌స్టేషన్‌లో కూడా కేసులు ఉన్నట్లు తెలిపారు. ఇంతకు ముందు 15 కేసుల్లో ఉన్నాడని, కళ్యాణదుర్గం, ఉరవకొండ, ఆలూడి, బెలుగుప్ప గ్రామాల్లో బంగారం, డబ్బులను దొంగలించాడని తెలిపారు. వాటిని ఈ రోజు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం రిమాండ్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు ముక్కన్న జనార్ధనల కృషితో అరెస్టు చేసినట్లు తెలిపారు.

## స్వచ్ఛత హే సేవాపై అవగాహన ర్యాలీ



అవగాహన ర్యాలీ దృశ్యం

**బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 17 ప్రభాతవార్త,**

స్వచ్ఛత హే సేవా కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల స్థాయి అధికారులు విధ్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలోని సర్కిల్‌వద్ద మానవహారంగా నిలిచి గ్రామాలలో ప్రజలు స్వచ్ఛతను పాటించాలని చెత్తను ఎక్కడపడితే అక్కడ పడేయకుండా శుబ్రతపాటించాలని ప్రతిఒక్కరూ మరుగుదోడ్లను వాడాలని ర్యాలీలో విధ్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించి మానవహారం నిర్వహించారు. అనంతరం అమ్మపేరుపై ఒకమొక్క కార్యక్రమంలో భాగంగా ఎంపిడీఓ కార్యాలయంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సుమతి, ఎంపిడీఓ దాసానాయక్, ఈఓపిఅర్‌డి వెంకట్‌నాయుడు. పంఛాయితీ కార్యదర్శి మురళి, తదితరులు మండల నాయకులు పాల్గోన్నారు

## 23 లోపు ఈకేవైసి చేయించుకోండి

**బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**



ఈకేవైసి చేయిస్తున్న దృశ్యం

రైతులు ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలను క్రాప్ బుకింగ్, ఈకేవైసిని ఈనెల 23తేదీ లోపు ఈకేవైసి పూర్తి చేసుకోవాలని తెలిపారు. మండల కేంద్రంలోని నచివాలయంలో మంగళవారం రైతులతో ఈకేవైసి చేయించిన అనంతరం ఎఓ సరిత మాట్లాడుతూ రైతులు ఖరీఫ్‌లో సాగుచేసిన పంటల వివరాలు నమోదుచేసుకొని ఈకేవైసీ పూర్తిచేసుకోవాలని అన్నారు. మండల వ్యాప్తంగా ఇప్పటివరకు 28406 ఎకరాలు 7719 మంది రైతులు పంటనమోదు చేయడం జరిగిందని అందులో 1200 మంది రైతులు ఈకేవైసి చేయించుకోవడం జరిగిందని మిగతా రైతులు ఈ నెల 23తేదీలోపు ఈకేవైసి పూర్తిచేసుకోవాలని అన్నారు.

## సెల్ సహాయంతో మిక్సి తయారు చేసిన విద్యార్థి

**కంబదూరు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**



విద్యార్థి తయారు చేసిన మిక్సీ

విద్యార్థి దశ నుంచే కొంత మంది విద్యార్థులు తమకున్న ఆలోచన విధానంతో అనేక రకాల పరికరాలు తయారు చేసి పలువురి ప్రశంసలు అందుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఓ విద్యార్థి ఒక చిన్న మిక్సీ పరికరం తయారు చేశాడు. వివరాల్లోకి వెళితే కంబదూరు మండల పరిధిలోని తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న హర్షవర్దన్ అనే విద్యార్థి బ్యాటరీకి ఉపయోగించే సెల్ సహాయంతో మిక్సిని తయారు చేసి అందరి మన్ననలు పొందుతున్నాడు. ఈ విద్యార్థి తయారు చేసిన మ ఇక్సి కరెంటు లేకుండానే సెల్ సహాయంతో పని ఇచేస్తుందని తెలిపారు. ఈ విద్యార్థి ప్రతిభను గుర్తించిన పలువురు అభినందించారు. ఇంజనీర్ కావాలనేది తన కళ అని విద్యార్థి చెప్పుకొచ్చాడు.

## ఎమ్మెల్యే చొరవత కాలనీకి మంచి నీరు

**కళ్యాణదుర్గం టౌన్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో గత 13 రోజులుగా శ్రీ రామిరెడ్డి కార్మికులు సమ్మె చేయడం వల్ల 8వ వార్డురెవెన్యూ కాలనీలో కాలనీ వాసులకు తీవ్ర ఇబ్బంది నెలకొంది. ఈ విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి అక్కడ నీటి టా య్యంకర్ ఏర్పాటు చేశారు. స్థానిక నాయకులు టౌన్ కన్వీనర్ డి.శర్మస్‌వలి, సూచనలతో డీలర్ ఎర్రిస్వామి దగ్గరుండి నీటిని సరఫరా చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీ వాసులు ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలిపారు.

## స్వచ్ఛ రాయదుర్గంగా మార్చేందుకు సహకరించండి... కమిషనర్



శ్రమదానం చేస్తున్న మున్సిపల్ కమీషనర్...

**రాయదుర్గం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:**

రాయదుర్గం పట్టణాన్ని స్వచ్ఛ రాయదుర్గంగా మార్చేందుకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమీషనర్ దివాకర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఉదయం 11గంటల సమయంలో పట్టణంలోని మొలకాల్మూరు రోడ్డులో స్వచ్ఛత సేవా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రక్కన ఉన్న చెత్తా, మట్టి దిబ్బలను మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులతో కలిసి శ్రమదానం చేసి తొలగించారు. అనంతరం కమీషనర్ మాట్లాడుతూ ఈ రోజు నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తడిచెత్త, పొడిచెత్తను వేరుచేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, తెదేపా నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

**గుమ్మఘట్ట, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**



ఆల్బెండజోల్ మాత్రలు వేస్తున్న ఎంపిడిఓ

నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల వ్యాప్తంగా ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేసినట్లు పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ రమేష్ పేర్కొన్నారు. మంగళవారం డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలో ఎంపిడిఓ నరసింహమూర్తి గుమ్మఘట్ట జెడ్పిహెచ్ఎస్ నందు ఆల్బెండజోల్ మాత్రలను మొదటగా పంపిణీ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండలంలో 15సచివాలయల పరిధిలోని గ్రామాల్లోని మొత్తం 56స్కూళ్లలో మరియు 67అంగన్వాడీ కేంద్రాలల్లో ఒక సంవత్సరం నుండి 19సంవత్సరాల లోపు పిల్లలకు నులిపురుగుల నివారణ కొరకు ఆల్బెండజోల్ మాత్రలు వైద్య సిబ్బంది మిగించారు. మొత్తం మండల వ్యాప్తంగా 12,170మంది పిల్లలు గాను 11,850మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసినట్లు డాక్టర్ రమేష్ తెలిపారు. మిగిలిన వారికి మాప్‌డే ఈ నెల 25వ తేదీన మాత్రలు మిగించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ మురళీధర్, సూపర్వైజర్ ఆది బయమ్మ, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైకి సన్మానం

**గుమ్మఘట్ట, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:**



ఎస్సై ఈశ్వరయ్యను సన్మానిస్తున్న దృశ్యం

గుమ్మఘట్ట మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై ఈశ్వరయ్యను సర్పంచులు, వైసిపి నాయకులు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కేపిదొడ్డి సర్పంచ్ రమేష్, గలగల సర్పంచ్ భర్త, వైసిపి నాయకుడు బోయ సిద్దప్ప, గోనబావి సర్పంచ్ రాజేష్, వైసిపి నాయకుడు చెరువుదొడ్డి బోయ రాముడు తదితరులు ఎస్సైని కలుసుకొని శాలువా వేసి పూలమాలతో ఘనంగా సత్కరించారు.

## ఘనంగా ప్రధాని 74వ జన్మదిన వేడుకలు

**రాయదుర్గం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**



ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు అందిస్తున్న బిజెపి నాయకులు

భారత మాత ముద్దు బిడ్డ ప్రధాని నరేంద్రమోదీ 74వ జన్మదిన వేడుక లను స్థానిక బిజెపి నాయ కులు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భార తీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జింకా వసుంధర, పట్టణ అద్యక్షుడు వడ్డే అంబాజీ రావు ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉండే రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. ఇటువంటి నాయకుడు మనకు దొరకడం మనం ఎంతో అదృష్టం చేసుకున్నామన్నారు. మోదీ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు మన ఆయకుడిగా ఉండాలని ఆ దేవున్ని ప్రార్థిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ హీరోజిరావు, పట్టణ కార్యదర్శి ప్రకాష్, సమస్కారం శివ, శివానంద, పూజారి నాగరాజు, కాంబ్లే శంకర్, ఎం.పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన నిత్యవసర ధరలను తగ్గించాలి



విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

**రాయదుర్గం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

పేద ప్రజలకు నిత్యావసర ధరలను అందుబాటులోకి తెస్తామని పెంచిన వంట గ్యాస్ ధరలను తగ్గించాలని, పెట్రోల్, డిజిల్ ధరలను తగ్గిస్తామని చెప్పిన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిగా విస్మరించిందని సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎండి. సంజీవప్ప అసహనం వ్యక్తం చేశారు. మంగళవారం పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కొట్రేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంధ్ర రాష్ట్ర ప్రజలను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయన్నారు. ఇకనుంచి ప్రతి నియోజకవర్గంలో ప్రతి శాఖలో ఉన్నటువంటి గ్రామాలలో గ్రామస్థాయి సమస్యలను తెలుసుకొని పల్లెనిద్ర చేపడుతున్నామన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీన్న నిర్మాణముకై పార్టీ ప్రజా సంఘాల నిర్మాణంను బలోపేతం చేయాలని పార్టీ కార్యకర్తలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం సిపిఐ తాలుకా కార్యదర్శి ఎం. నాగార్జున, సిపిఐ మండల కార్యదర్శి దుర్గన్న, గుమ్మఘట్ట మండల కార్యదర్శి తిప్పేస్వామి, ఏపి రైతు సంఘం తాలుకా అధ్యక్షుడు నరసింహులు, ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య నాయకురాలు పార్వతి, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



చైర్‌పర్సన్, కమీషనర్ చెత్త ఊడుస్తున్న దృశ్యం

**గుత్తి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**



రైల్వే సీనియర్ డిఎంఇ మొక్కలు నాటుతున్న దృశ్యం

ప్రజలు రోగాల బారినపడకుండా పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, కమీషనర్ జబ్బార్‌మియాలు పిలుపునిచ్చారు. మంగళవారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని పురస్కరించుకుని కోట ప్రాంతంలో పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్, కమీషనర్, సిబ్బంది శ్రమదానం చేశారు. కోట శివాలయం ప్రాంతం నుండి ప్రజలకు అవగాహన నిమిత్తం ర్యాలీ చేపట్టారు. అనంతరం మురుగు కాలువలను శుభ్రం చేయడంతో పాటు చెత్తాచెదారాన్ని తొలగించారు. ఈ కార్యక్రమం అక్టోబర్ 2 వరకు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిబ్బంది, కౌన్సిలర్లు, సంబంధిత మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా గుత్తి రైల్వే డీజిల్‌షెడ్ సీనియర్ డిఎంఇ ప్రమోద్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ పేరిట మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకుంటామని సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని, పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంఇ శ్రవణ్‌కుమార్, ఏడి సుంకన్న, జనరల్ ఫోర్‌మెన్ ప్రభుదాస్, విజయానంద్, ప్రసాద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక నైపుణ్యతను పెంపొందించుకోవాలి




దినకర్‌రెడ్డి మాట్లాడుతున్న దృశ్యం

**గుత్తి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

నేటి సమాజంలో విద్యార్థులు సాంకేతిక నైపుణ్యతను పెంపొందించుకోవాలని ఐసిటి రాష్ట్ర అధ్యక్షులు దినకర్‌రెడ్డి సూచించారు. స్థానిక గేట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ఇన్‌ఫోర్సిస్ కంపెనీ, ఐసిటి అకాడమి సంయుక్త ఆధ్వర్యంలో ఎంప్లాయిస్ బులిటి అనే అంశంపై ఇంజనీరింగ్ విద్యార్థులకు శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేశవ్యాప్తంగా 48 వేల మంది విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న నేపథ్యంలో రాయలసీమలో కేవలం నాలుగు కళాశాల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో గేట్స్ కళాశాల ఒకటని పేర్కొన్నారు. బిటెక్ ఆఖరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు వెబ్ డెవెలప్‌మెంట్ అప్లికేషన్ అనే అంశంపై శిక్షణ ఇస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి ప్రవీణ్, మేనేజర్ ప్రశాంత్, ట్రైనర్ రుద్రనాయుడు, ప్లేస్‌మెంట్ అధికారి తన్వీర్, నమ్రత, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవం



మాట్లాడుతున్న విశ్రాంత ప్రిన్సిపాల్ ఆర్‌కె నాయుడు

**గుంతకల్లు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

స్థానిక శ్రీశంకరానందగిరిస్వామి డిగ్రీ కళాశాలలో మంగళవారం అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల పౌరశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ప్రిన్సిపాల్ గోపాల్ అధ్యక్షత వహించారు. విశ్రాంత ప్రిన్సిపాల్ ఆర్‌కె నాయుడు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రజాస్వామంలో హక్కులే కాదు బాధ్యతలు కూడా తెలుసుకోవాలన్నారు. విద్యార్థులు రాజ్యాంగంలోని అంశాలపై అవగాహన కలిగి వుండాలన్నారు. ప్రజాస్వామ్య సత్రాలను ప్రోత్సహించడం, వాటిపై ప్రజలకు అవగాహన కల్పించాలన్న ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ ఆర్.సురేష్‌బాబు, అధ్యాపకులు వెంకటేశ్వర్లు, చంద్రన్న, అకడమిక్ కో ఆర్డినేటర్ డాక్టర్ నటరాజ్, కార్యాలయం పర్యవేక్షకులు గురురాఘవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## పల్లవి పాఠశాలలో నిర్వహిస్తున్న హాస్టల్‌ను సీజ్ చేయాలి



ధర్నా చేస్తున్న నాయకులు

**గుంతకల్లు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

స్థానిక కసాపురం రోడ్డులో వున్న పల్లవి హైస్కూల్‌లో ప్రభుత్వ అనుమతి లేకుండా నిర్వహిస్తున్న హాస్టల్‌ను సీజ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం పాఠశాల ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి వెంకీ, బివైఎఫ్ఐ జిల్లా నాయకులు సురేంద్ర మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా హాస్టల్‌ను నిర్వహిస్తున్నారని ఆరోపించారు. సరైన మౌళిక వసతులు కల్పించుండానే తల్లిదండ్రుల నుండి వేలకు వేలు దండుకుంటున్నారన్నారు. అంతేకాకుండా పాఠశాల యాజమాన్యం పట్టణంలోని గణేష్ బుక్‌స్టాల్‌తో కుమ్మక్కై ఎలాంటి రిషిప్ట్ లేకుండా అధిక ధరలకు విక్రయిస్తూ వాటాలను పంచుకుంటున్నారని ఆరోపించారు. మండల విద్యాశాఖాధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. ఉన్నతాధికారులు స్పందించి పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమీర్, గిరి, చిన్ని, సాయి పాల్గొన్నారు.

## ఈనెల 27న జరిగే మహాజనసభకు హాజరుకండి మారుతి

**బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 17 ప్రహాతవార్త,**

మండం కేంద్రంలోని భైరవానితిప్ప సహకార సంఘం సభ్యులు మంగళవారం సమావేశమై ఈ నెల 27న మహాజనసభ నిర్వహించుటకు సభ్యులందరు తీర్మానించామని అఫీసియల్ పిఐసి జి మారుతి ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంకు సంఘం సభ్యులందరు తప్పకుండా పాల్గోని సభను విజయవంతం చేయవల్సిందిగా కోరారు.

## ఇంటర్నేషనల్ ఫైడ్ బిలో 1600 రేటింగ్ చెస్ టోర్నమెంట్‌లో ఉరవకొండ విద్యార్థి ప్రతిభ



మొదటి స్థానంలో నిలిచిన ఉండబండ సాయి ఫణీంద్రతో ప్రిన్సిపాల్, అధ్యాపకులు

**ఉరవకొండ, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

ఇంటర్నేషనల్ ఫైడ్ బిలో 1600 చెస్ జాతీయ స్థాయి టోర్నమెంట్-2024లో బిలో 1500 రేటింగ్ స్థాయిలో ఉరవకొండ పట్టణంలోని మహాత్మా డిగ్రీ కళాశాలలో ఫైనల్ బీఎస్సీ చదువుతున్న ఉండబండ సాయి ఫణీంద్ర మోదటి స్థానంలో నిలిచి ట్రోఫీతోపాటు 10,000 రూపాయల నగదు పురస్కారాన్ని అందుకున్నాడని కళాశాల ప్రిన్సిపాల్ బసవరాజు తెలిపారు. అనసూయ చెస్ అకాడని ఈనెల 13 నుంచి 15 వరకు పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలోని శ్రీ క్రిష్ణదేవరాయ కళ్యాణ మండపంలో పోటీలను నిర్వహించిందన్నారు. పోటీల్లో మోదటి స్థానంలో నిలిచిన సాయి ఫణీంద్రకు కేంద్ర భారీ పరిశ్రమలశాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు ముఖ్య అతిధులుగా హాజరై టోర్నమెంట్ డైరెక్టర్ మాదాసు కిషోర్, ఏసీప సెక్రెటరీ ఎస్.భీమరావుతో కలిసి ట్రోఫీ, నగదును బహుకరించారన్నారు. మంగళవారం స్థానిక కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థి సాయి ఫణీంద్రను ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు.

## విద్య ప్రైవేటీకరణ, కాషాయీకరణకు వ్యతిరేఖంగా పోరాటాలు




సమావేశంలో మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రమణయ్య

**ఉరవకొండ, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

విద్య ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, కాషాయీకరణకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) అనంతపురం జిల్లా అధ్యక్షుడు రమణయ్య అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ మహాసభ నియోజకవర్గ నాయకులు చందు అధ్యక్షతన జరుగగా ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రమణయ్య మాట్లాడుతూ నరేంద్ర మోదీ ప్రభుత్వం దేశంలో 3వ సారి అధికారంలోకి వచ్చినప్పటి నుండి విద్య కాషాయీకరణకు చేసేందుకు కుట్ర జరుగుతోందని దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటాలవంటి చరిత్రలను పాఠ్యాంశాల్లోంచి తీసేసి స్వాతంత్ర్య పోరాటానికి సంబంధంలేని వ్యక్తుల చరిత్రలను పాఠ్యాంశాల్లో చేరుస్తోందని మండిపడ్డారు. ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా జీఓ నంబర్ 77ను రద్దు చేస్తూ ఉన్నత చదువులు చదువుకునేందుకు విద్యార్థులకు అవకాశం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి ఖోఖో పోటీలకు కె.స్వప్న, పి.జ్యోతిరామ్

**ఉరవకొండ, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**



కె.స్వప్న



పి.జ్యోతిరామ్

పట్టణంలోని జెడ్పీ సెంట్రల్ ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న కె.స్వప్న, వజ్రకరూరు మండలం చిన్నహోతూరు గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న పి.జ్యోతిరామ్ జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికయ్యారని ఆంధ్ర ఖోఖో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుల్లారెడ్డి మంగళవారం తెలిపారు. ప్రకాశం జిల్లా జె.పంగులూరులో ఈనెల 15వ తేదీన ఆంధ్ర ఖోఖో అసోసియేషన్ నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో 170 మంది క్రీడాకారులు పాల్గొనగా అందులో 15 బాలురు, 15 మంది బాలికలతో రాష్ట్ర సబ్ జూనియర్ జట్లకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర జట్లు ఈనెల 26 నుంచి 30 వరకు జార్ఖండ్‌లో జరిగే జాతీయ స్థాయి సబ్ జూనియర్ ఖోఖో పోటీల్లో పాల్గొంటాయని వివరించారు. ఉరవకొండ ప్రాంత క్రీడాకారులు రాష్ట్ర జట్లలో స్థానం దక్కించుకొని జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడంపై ఖోఖో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వై.భీమరెడ్డి, జిల్లా ఛైర్మెన్ నర్రా కేశన్న, కార్యదర్శి నిరంజన్‌రెడ్డి, కోశాధికారి మారుతిప్రసాద్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

## స్వచ్ఛత హీ సేవ అవగాహన ర్యాలీ



గ్రామంలో విద్యార్థులతో నిర్వహించిన మానవహారం దృశ్యం

**ఉరవకొండ, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం చాబాల గ్రామంలో మంగళవారం స్వచ్ఛత హీ సేవ కార్యక్రమ అవగాహన ర్యాలీ జరిగింది. కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మల్లెల జగదీష్ ముఖ్య అతిధిగా హాజరై ర్యాలీను ప్రారంభించగా పాఠశాల విద్యార్థులు, ఆరోగ్య, అంగన్‌వాడీ సిబ్బంది, ఉపాధ్యాయులు ర్యాలీలో పాల్గొని ప్రధాన కూడలిలో మానవహారం నిర్వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ అక్టోబర్ 2 వరకు జరిగే కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వెంకటేష్, చంద్రకళ, వెల్ఫేర్ అసిస్టెంట్ నరేష్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ తేజ, సర్వేయర్ భాను, ఆరోగ్య కార్యకర్త ఇందిరా, పాఠశాల ఉపాధ్యాయులు రాజేష్, శంకుతల, అంగన్‌వాడీ సిబ్బంది శశికళ, సరోజ, వరలక్ష్మి, నాగమణి, రాజేశ్వరి, జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

**పాఠశాలలో నులిపురుగుల నివారణ దినోత్సవం:**

గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నులిపురుగుల నివారణ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజేష్, శకుంతల, పంచాయతీ కార్యదరి ్శ వంకటేష్, ఆరోగ్య కార్యకర్త ఇందిరా, ఆశ కార్యకర్తలు లింగమ్మ, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చట్ట విరుద్ధం, అనర్ధదాయకం

**ఉరవకొండ, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

బాల్య వివాహాలు చట్ట విరుద్ధం, అనర్థదాయం, అనారోగ్య కారకమని రూరల్ అండ్ ఎన్విరాన్‌మెంట్ డెవలప్‌మెంట్ సొసైటీ (రెడ్స్) సంస్థ ప్రతినిధులు జయమ్మ, సుమలత అన్నారు. మంగళవారం పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, జెడ్పీ సెంట్రల్ ఉన్నత పాఠశాల, ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బసవేశ్వర, ఏవీఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో రెడ్స్ సంస్థ అధ్యక్షులు భానుజా పర్యవేక్షణలో బాలవివాహాలను అరికట్టడంపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతినిధులు జయమ్మ, సుమలత మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడంవల్ల ఆడబిడ్డల ఆరోగ్యం దెబ్బతినడం, కుటుంబంలో కలహాలు ఏర్పడటం జరుగుతుందన్నారు. ఆడబిడ్డలను బాగా చదివించి వారి ఉన్నతికి ప్రోత్సాహం అందిస్తే ఆకాశమే హద్దుగా రాణిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రైతులు సాగు చేసిన ప్రతి పంటకు ఈ క్రాప్ బుకింగ్ చేయాలి : ఎమ్మెల్యే రాజు

మడకశిర టౌన్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

.రైతుల నుంచి డ్రిప్ ఇరిగేషన్‌కు సంబంధించి ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే అన్నారు. మంగళవారం యాదవ కళ్యాణ మండలంలో వ్యవసాయ శాఖ అధికారులతో ఎమ్మెల్యే రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ.. రైతులు సాగు చేసే సిరికల్చర్ సాగులో వెనుక బడుతూన్నయన్నారు. దీనిపై శ్రద్ధ తీసుకుని సాగు విస్తీర్ణాన్ని పెంచే విధంగా చూడాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయానికి సమస్యలపై వచ్చే రైతులకు అగ్రికల్చర్ సిబ్బంది అగౌరవపరచకుండా రైతులందరికీ గౌరవమిచ్చి సత్వరమే సమస్యలు పరిష్కరించేలా చూడాలని అధికారులకు వారు సూచించారు. ప్రత్యామ్నాయ విత్తనాలు అందించి రైతులు పంటలు సాగు చేసే విధంగా ప్రోత్సహించాలన్నారు. సాగు చేసిన ప్రతి పంటకు సంబంధించి ఈ క్రాప్ బుకింగ్ తప్పనిసరిగా చేయాలి, రైతుల కు ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి సంక్షేమ పథకం వారికి అందేలాచూడాలన్నారు. ప్రభుత్వానికి రైతులకు మధ్య వారధిగా వ్యవసాయ సిబ్బంది నడుచుకోవాలని వారు సూచించారు. డ్రిప్ ఇరిగేషన్పై ప్రత్యేక శ్రద్ధ ఉంచి ఎక్కువ మంది రైతులు నమోదు చేసుకునే విధంగా చూడాల్సిన



సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

బాధ్యత మీపై ఉందని గుర్తిం చుకోవాలని అధికారు లకు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య దర్శి శ్రీనివాస్‌మూర్తి, మం డల కన్వీనర్ లక్ష్మి నారా యణ, ఎంపిడిఓ లు, వ్యవ సాయ అధికారులు, ఏఈఓలు, ఏఓలు, ఎంపిహెచ్ఓలు తదితరులు పాల్గొన్నారు.

# సత్యసాయి, శ్రీరామిరెడ్డి తాగునీటి సరఫరా కార్మికుల సమ్మె విరమణ

## - కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్‌తో సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికుల చర్చలు సఫలం

## - విజయోత్సవ బైక్ ర్యాలీ నిర్వహించి విధులకు హాజరైన ఇరు పథకాల కార్మికులు

ఉరవకొండ, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

సత్యసాయి, శ్రీరామిరెడ్డి తాగునీటి సరఫరా కార్మికులు సమ్మె విరమి చా రు. పెండింగ్ జీతాలు, ఇతరత్రా సమస్యలు పరిష్కరించాలన్న డిమాం డ్లతో ఈనెల 5వ తేదీ నుండి సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు 13 రోజులుగా సమ్మె చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్‌తో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఆయా స్కీమ్‌ల కార్మికుల సంఘాల గౌరవాధ్యక్షులు జి.ఓబులు ఆధ్వర్యంలో కార్మికులు జరిపిన చర్చలు సఫలీకృతం కావడంతో వారు సమ్మె విరమించారు. సమస్యలన్నింటినీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చిన క్రమంలో సమ్మె విరమించినట్లు యూ నియన్ల నాయకుల తెలిపారు. సాయంత్రం ఉమ్మడి అనంతపురం జిల్లాలోని కార్మికు లందరూ విధుల్లో చేరి పీఏబీఆర్ డ్యాంలోను, పంప్‌స్టేషన్లలో మోటార్లు ఆన్‌చేసి నీటి పంపింగ్‌ను ప్రారంభించారు. కలెక్టర్‌తో చర్చలు సఫలీ కృతం కావడంతో కార్మికులు విజయోత్సవ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు నాగమణి, ఆయా యూనియన్ల నాయకులు పాల్గొన్నారు.



కలెక్టర్ వి.వినోద్‌కుమార్‌కు కార్మిక సమస్యలు వివరిస్తున్న సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.ఓబులు



విజయోత్సవ బైక్ ర్యాలీను ప్రారంభిస్తున్న సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.ఓబులు

# .తాగునీటి సమస్య అనేదే ఏ గ్రామంలోనూ ఉండకూడదు - ఎమ్మెల్యే రాజు

మడకశిర టౌన్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

నియోజకవర్గంలో ఏ గ్రామంలోను తాగునీటి సమస్య అనేది లేకుండా కృషి చేయాలని అధికారులకు ఎమ్మెల్యే రాజు పేర్కొన్నారు. మంగళవారం ఆర్ అండ్ బి విశ్రాంతిభవనంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎమ్మెల్యే రాజు, ఆర్డ బ్ల్యూఎస్ డిఇ మనోనాయక్, ఇంజినీర్లతో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ.. నియోజక వర్గంలో 60 బోర్లు తవ్వించి గ్రామాల్లోని ప్రజలకు తాగునీటి సమస్య శాశ్వతంగా పరిష్క రిస్తామన్నారు. 5 మండలాల పరిధిలో నెలకొన్న తాగు నీటి సమస్య నివారణకు రెండు నెలల్లో 60 బోర్లు వేయించి శాశ్వత తాగు నీటి సమస్య పరిష్కారానికి అధికారులు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు ఆయన ఆదేశించారు. 25 రోజుల నుంచి శ్రీరా మిరెడ్డి తాగునీరు రావడం లేదని నియోజకవర్గంలోని శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం కార్మికులకు వెంటనే వేతనాలు అందించాలని గుత్తేదారు శివరెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరితగతిన గ్రామాలకు తాగునీరు అందించాలని సూచించారు. జేజేఎం పనులు బకాయిలు ఉన్నాయని, రూ.5లక్షలు పైబడి ఉన్న పనులకు వెంటనే టెండర్లు పిలిచిన పనులు పూర్తి చేసే లా చర్యలు తీసుకోవాలని ఆ యన తెలిపారు. రైతుల బోరు బావులకు విద్యుత్ సమ స్యలు లేకుం డా నియంత్రికలు ఏర్పాటు చే యాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్ లక్ష్మినారాయణ, ఇంజినీర్లు శిరీష, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఇంజనీర్లతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రాజు

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పోడియం తొలగింపు

### - రిజిస్ట్రేషన్‌కు వచ్చే వారికోసం కూర్చిల ఏర్పాటు

ఉరవకొండ, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉరవకొండ సబ్ రిజి స్ట్రార్ కార్యాలయంలోని సబ్ రిజిస్ట్రార్ పోడియంను తొలగి ంచి ఇతరత్రా ప్రభుత్వ కార్యాల యాల తరహాలో సబ్ రిజిస్ట్రార్ సీటింగ్ ఏర్పాటు చేశారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రాచరికపు పోకడలు కనిపిస్తున్నాయని కొంత కాలం హాలో సబ్ రిజిస్ట్రార్ పోడియం ఎత్తులో ఉండటం, చుట్టూ ఎర్రవస్త్రం చుట్టి ఉండటం సరైంది కాదని రాష్ట్ర మంత్రివర్గ నిర్ణయం మేరకు రిజిస్ట్రేష న్‌శాఖ ఉన్నతా ధికారుల ఆదేశాల మేరకు పోడియం తొలిగించారు. రిజిస్ట్రే షన్ల కోసం వచ్చే వారు సబ్ రిజిస్ట్రార్‌తో కూర్చొని మాట్లాడేందుకు వీలుగా కుర్చీ లను ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



సబ్ రిజిస్ట్రార్ పోడియం తొలగించి నేలపై కుర్చీలు వేసిన దృశ్యం

## రైతులందరూ ఈకెవైసి పూర్తి చేసుకోండి

### - ఏఓ అన్వేష్‌కుమార్

శింగనమల, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా పంటలు సాగు చేస్తున్న రైతులందరూ ఈ నెల 23వ తేదిలోగా ఈ పంట నమోదు చేయించుకుని ఈకెవైసి కూడా చేయించు కోవాలని ఏఓ అన్వేష్‌కుమార్ తెలిపారు. మంగళ వారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ.. సంబంధిత రైతు సేవా కేంద్రాల్లోని వ్యవసాయ సిబ్బందిని సంప్రదించి గడువులోగా పంట నమోదు వివరాలను నమోదు చేయించుకుని ఇకెవైసి పూర్తి చేయాలని ఆయన కోరారు.



ఏఓ అన్వేష్‌కుమార్

## కర్ణాటకమద్యం స్వాధీనం

అనంతపురం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త బ్యూరో

ఇటుకలపల్లి పోలీస్‌స్టేషన్ పరిధజలోని పూలకుంట గ్రామంలో కర్ణాటక మద్యం 55 విస్కీ ప్యాకెట్లు స్వాధీనం చేసుకు న్నారు. ఈ మేరకు ఇటుకలపల్లి ఎస్సై విజయ్ కుమార్ తెలిపా రు. కేసు నమోదు చేసుకుని నింధితున్ని పట్టుకున్నట్లు తెలిపారు.



స్వాధీనం చేసుకున్న మద్యాన్ని చూపుతున్న పోలీసులు

## స్వచ్ఛతహి సేవా ప్రారంభం

శింగనమల, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మంగళవారం ఎంపిడిఓ నిర్మలకుమారి స్వచ్ఛతహి సేవా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థుళతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. స్వచ్ఛతహి సేవా 2024 కార్యక్రమం సెప్టెంబర్ 17 నుంచి జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వరకు నిర్వహిస్తామని పేర్కొన్నారు. విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత దాని ప్రాధాన్యత, మరుగుదొడ్ల ఆవశ్యకత, పర్యవరణ పరిరక్షణ తదితర వాటిపై వివరించారు. ఈ కార్యక్ర మంలో ఎంఈఓ నరసింహరాజు, ఈఓఆర్డి మురళీ కృష్ణ, పంచాయితీ కార్య దర్శి రామాంజినేయులు, విఆర్ఓ తాతయ్య, పిడి నందకుమార్, గ్రామస్తులు బోయ సత్యనారాయణ, లక్ష్మినారాయణ, జడేజా తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ చేస్తున్న దృశ్యం

## స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం - స్వచ్ఛ గ్రామాలే లక్ష్యంగా ప్రణాళిక

ఆత్మకూరు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

గ్రామాలు పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు నిర్వహి స్తోంది.ఇందులో భాగంగానే ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2వ తేది వరకు స్వచ్ఛ హీ సేవ కార్యక్రమం నిర్వహి స్తామని ఎంపిడిఓ శివశంకర్ తెలిపారు.మంగళవారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు,హైస్కూల్ సిబ్బందితో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు,సిబ్బందితో మానవహారం ఏర్పాటు చేసి శానిటేషన్ విషయమై ప్రతిజ్ఞ చేయించడ జరిగింది.ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ మెరుగైన పరిశుధ్య నిర్వహణతోనే స్వచ్ఛ గ్రామాలుగా రూపు దిద్దుకుంటా యన్న మహాత్మ గాంధీ నినాదంతో దీన్ని చేపడు తున్నారు. మెదటి రోజున గ్రామంలో శానిటేషన్ వర్కర్లుతో తడి,పొడి చెత్త వేరు చేసే కార్యక్రమం చేయడమైనదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యంఇఓ నరసింహరెడ్డి, పంచాయితీ కార్య దర్శి చంద్రశేఖర్,ఖాదర్‌వల్లి, లావణ్య, కీర్తన, సాంబశివ, సర్పంచ్ వరలక్ష్మి, ఆశావర్కర్లు,ఎ ఎన్‌యంలు అలివేల మ్మ,మహేశ్వరి, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహించిన అధికారులు

## సాయి విజ్ఞాన్ విద్యార్థులు విజయదుందుబి

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

ఆర్‌డిటి గుత్తి జోనల్ లెవెల్ జోడో లీగ్ ఛాంపియన్ షిప్ 2024-25 ఈ నెల 14వ తేదిన తాడిపత్రిజూడో క్లబ్ వారు నిర్వహించిన జూడో క్రీడా పోటీలలో స్థానిక మూడవ రోడ్డు లోని సాయి విజ్ఞాన్ పాఠశాల విద్యార్థులు ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలిచి బంగారు, వెం డి పథకాలను సాధించా రు. 9వ తరగతికి చెందిన కె.వరుణ్ కుమార్, ఎం.మనోజ్ ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పథకాలను సాధిం చారు. 8వ తరగతికి చెందిన కె.విశ్వనాథ్ ద్వితీయ స్థానంలో నిలిచి వెండి పథకాన్ని సాధించారని విజ్ఞాన్ పాఠశాల డైరెక్టర్లు ఎంపి శ్రీనివాసులు, సి.కరుణాకర్‌బాబు, ప్రిన్సిపాల్ జి.లావణ్యరామ్, ఉపాధ్యాయ బృందం గెలుపొందిన విద్యార్థులను, వారి వ్యాయా మ ఉపాధ్యాయుడు ఇ.వన్నూరు స్వామిని అభినందించారు. చదువుపట్లనే కాకుండా క్రీడా రంగంలోను విద్యార్థులను ప్రోత్సహిస్తున్నందుకు తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యంకి కృతజ్ఞతలు తెలిపారు.



బహుమతులను అందజేస్తున్న దృశ్యం

## యువకిరణ్‌రెడ్డిని అభినందించిన అనంత

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో విజేతగా నిలిచిన యువకిరణ్‌రెడ్డిని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట రామిరెడ్డి అభినం దించారు. కోనసీమ జిల్లా అమలాపురంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో నగరానికి చెందిన భీమిరెడ్డి యువ కిరణ్‌రెడ్డి రెండో స్థానంలో నిలిచి రెండు రజత పథకాలను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా తన నివాసంలో యువకిరణ్‌రెడ్డిని అనంత వెంకట రామిరెడ్డి అభినందించి రానున్న రోజుల్లో మరింత ఉన్నత స్థాయికి చేరి మరిన్న విజయాలు సొంతం చేసుకోవాలని సూచించారు. జిల్లాకు గుర్తింపు తీసుకొచ్చేలా మరిన్ని ఉన్నత పథకాలు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో విద్యార్థి విభాగం నాయకులు విజయ్‌కుమార్‌రెడ్డి, సుహాసిని తదితరులు పాల్గొన్నారు.



యువకిరణ్ రెడ్డిని అభినందిస్తున్న అనంత

## మండల స్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడా ఎంపిక పోటీలు

ఆత్మకూరు సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

ఆత్మకూరు మండలంలోని పాఠశాల విద్యార్థుల మధ్య ఎస్,జి,ఎఫ్ ఆధ్వర్యంలో క్రీడా ఎంపిక పోటీలు ఈ నెల 20,21వ,తేదిలలో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు మండల కోర్డినేటర్ నాగరాజు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల క్రీడా పోటీలు ఆత్మకూరు హైస్కూల్‌లో గల క్రీడా ప్రాంగణంలో పోటీలు మండల ఎంఈఓల ఆధ్వర్యంలో నిర్వహిస్తూన్నామన్నారు.ఈ పోటీలలో 14సం,17 సంవత్సరాలు లోపు బాల, బాలికలు విభాగంలో కబడ్డీ,కోకో, వాలీబాలు,షటిల్, బ్యాట్మెంటన్, యోగా,అథెటిక్స్,చెస్,క్రీడలలో పోటీలు నిర్వహిస్తామన్నారు.ఆసక్తి గల వారు ఈ క్రీడా పోటీలలో పాల్గొన్నాలని కోరారు.

# అన్న క్యాంటీన్ల ప్రారంభం వాయిదా

## - ముఖ్యమంత్రితో ఎమ్మెల్యేల సమీక్ష నేపథ్యంలోనే వాయిదా - త్వరలోనే మరో తేదిని తెలియజేస్తామన్న ఎమ్మెల్యే

అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో బుధవారం జరగాల్సిన అన్న క్యాంటీన్ల ప్రారంభోత్సవం వాయిదా పడింది. ఈ మేరకు ఎమ్మెల్యే దగ్గుపాటి కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. కూటమి ఎమ్మెల్యేల వంద రోజుల పనితీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజయవాడలో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు.

ఈ నేపథ్యంలోనే ఈ ప్రారంభోత్సవాన్ని వాయిదా వేసినట్లు తెలిపారు. ఇప్పటికే నగరంలో మూడు అన్న క్యాంటీన్లు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని వివరించారు. పట్టణ ప్రాంతంలో పేదవాడి ఆకలి తీర్చడమే లక్ష్యంగా ఈ అన్న క్యాంటీన్లను ప్రారంభిస్తున్నామని చెప్పా రు. త్వరలోనే అన్న క్యాంటీన్లను ప్రారం భించు తేదిని ప్రకటిస్తామని తెలియజేశారు. ఈ విషయాన్ని కూటమి పార్టీల నాయకులు గమనించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.



ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

# స్వచ్ఛత హీ సేవ ను విజయంతం చేద్దాం - జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

కొత్తచెరువు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ భాగస్వాములై కేంద్రప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేసుకుందామని శ్రీసత్య సాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన కొత్తచెరువులోని పంచాయతీ కార్యాలయం నందు స్వచ్ఛతాహీ సేవా ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భ ంగా పంచాయతీ కార్యాలయం నుండి శ్రీకృష్ణదేవరాయల విగ్రహం వరకు స్వచ్ఛత హీ సేవ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 17వ తేది నుండి అక్టోబర్ 1వ తేది వరకు వివిధ దశలలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాలు నిర్వహిం చడం జరుగుతుందన్నారు. 18,19 తేదీల్లో రోడ్లను శుభ్రం చేయడం, చెత్తకుప్పలు, మురికి నీరు తొలగించడం, ప్రతి ఇంటికి వైద్య, పంచాయతీ సిబ్బందితో పాగింగ్, 20వ తేది ప్రతి ఇంటి వద్ద తడి,పొడి చెత్తవేరుచేసి క్లాప్ సిబ్బందికి అందించడం, వర్మికంపోస్ట్ తయారీ, 21, 22 తేదీల్లో విడబ్ల్యూ ఎస్‌సి కమిటిమెంబర్లచే త్రాగునీటి ప్రాముఖ్యత, పైప్‌లైన్ లీకేజీ గుర్తించి అరికట్టడం, నీటి వనరుల వద్ద పిచ్చిమొక్కలు తొలగించిశుభ్రం చేసి పూల మొక్కలు నాటడం, 23న ఎలిమెంటరీ, ప్రైమరీ, ఉన్నత పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి విద్యార్థులకు పారిశుద్ధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పించడం, 24,25 తేదీలలో ప్రతి గ్రామంలో ఒక సారి వాడి పారేసిన ప్లాస్టిక్ వాడడం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించడం, ప్రతి దుకాణానికి ప్లాస్టిక్ వాడకం నిషేధంపై నోటీసులు ఇవ్వ డం, అతిక్రమించిన వారిపై మహిళా పోలీసుల ద్వారా జరిమాన విధించడం, 26వ తేదిన గ్రామ సభలు నిర్వహించి తీర్మాణించడం, వాడిపారేసే ప్లాస్టిక్‌ను నిషేధించేలా చర్యలు తీసుకోవడం, 27వ తేదిన ప్రతి మురుగునీటి కాలువను శుభ్రం చేయడం, 28, 29 తేదీలలో బహరింగ మల మూత్ర విసర్జన జరిగే ప్రదే శాలను గుర్తించి శుభ్రం చేయడం, ఆ ప్రదేశాల్లో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసి మొక్కలను నాటించే కార్యక్రమం, 30వ తేదిన పాఠవాలలు, కళాశాలలు, విద్యార్థులకు పారిశుద్ధ్యంపై పోటీలు నిర్వహించి, వారిచే గ్రామాల్లో మానవహారం ర్యాలీ నిర్వహించడం, అక్టోబర్ 1వ తేదిన శ్రమదాన కార్యక్రమం ద్వాఆర ముందుగా గుర్తించిన ప్రాంతాలను శుభ్రం చేసి స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించడం, 2వ తేదిన స్వచ్ఛభారత్ దినోత్సవాన్ని ప్రజల భాగస్వామ్యంతో నిర్వహిం చడం,గ్రామ ప్రగతికి కృషి చేసిన వారిని గుర్తించి సత్కరించడం ఆయా కార్యక్రమాల్లో వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు,ప్రజలు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌డిఓ శివకుమారి, మండల ప్రత్యేక అధికారి శివరంగ ప్రసాద్, పిడి నరసయ్య, ఆర్‌డిఓ భాగ్యరేఖ, గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ శివారెడ్డి, కొత్తచెరువు సర్పంచ్ రాధా, పంచాయతీ కార్యదర్శి సురేందర్ రెడ్డి, ఎంపిడిఓ బారన్ సాహెబ్, డిటి స్వాతి, ఎంఇఓ జయచంద్ర, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



స్వచ్ఛత హీ సేవ ప్రతిజ్ఞ చేయిస్తున్నజిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్



పంచాయతీ కార్మికులకు సూచనలు ఇస్తున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

# నులిపురుగుల మాత్రలు సద్వినియోగం చేసుకోండి

## - జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

శ్రీసత్యసాయిజిల్లా (వైద్యం), సెప్టెంబర 17, ప్రభాతవార్త

ప్రభుత్వం యేటా జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా 1 నుండి 19 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న పిల్లలందరికీ ఉచితంగా ఆల్బెండోజల్ మాత్రలను పంపిణీ చేస్తోందని, దీనిని విద్యార్థు లందరూ సద్వినియోగం చేసుకోవాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్, పుట్టపర్తి శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డిలు సం యు క్తంగా పేర్కొన్నారు. మంగళవారం పుట్టపర్తి పరిధిలోని చిన్నంపల్లి ఉన్న త పాఠ శాల నందు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు విద్యార్థులకు నులిపురుగు నివా ణకు ఆల్బెండోజల్ మాత్రలను పంపిణీ చేశారు. వివిధ శాఖల సమన్వయంతో జిల్లా వ్యాప్తంగా సుమారు 3,81,000 మంది విద్యార్థులకు ఈ నులిపురుగుల మాత్రలను 96.98 శాతంతో ఆల్బెండోజల్ మాత్రలు పంపిణీ చేయడం జరిగిందని అధికారులు తెలియజేశారు. రెండేళ్ళ వయస్సులోపు ఉన్న పిల్లలకు అరమమాత్ర, 2 నుండి 19 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన పిల్లలకు 1 మాత్ర చొప్పున ఆహారం తీసుకున్న తరువాత శుభ్రమైన త్రాగునీటితో వేసేలా ఉపాధ్యాయులు, ఆశావ ర్కర్లు, ఎఎన్‌ఎంలు, పారామెడికల్ సిబ్బంది అవగాహనకల్పించాలని సూచించారు. గోళ్లను తొలగి ంచుకోవడం,చేతులను శుభ్రం చేసుకోవడంపై డెమో ద్వారా పిల్లలకు అవగా హన కల్పించారు. అధికారులు, ఉపాధ్యా యులు, పిల్లల తల్లిదండ్రులు సమిష్టిగా జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్, ఎమ్మెల్యే పిలు పునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్నజిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్



పిల్లలకు ఆల్బెండోజల్ మాత్రలు వేస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

# బిజెపి భవన్ ఏర్పాటుకు మూడెకరాల స్థలం కేటాయించండి

## - బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు భాస్కర్‌బాబు

## - కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన సంఘం సభ్యులు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

జిల్లా కేంద్రమైన అనంతపురంలో బిసి భవనం ఏర్పాటు కోసం మూడె కరాల స్థలం కేటాయించాలని బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు విబి భాస్కర్‌బాబు ప్రభుత్వాన్ని కోరారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా నగరంలోని పాత ఊరులో గల వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై కలెక్టర్ వినోద్‌కుమార్‌కు బిసి సంక్షేమ సంఘం సభ్యులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు భాస్కర్‌బాబు మాట్లాడుతూ.. దేశం జనాభాలో సుమారు 50 శాతంపైగా ఉన్న 139 కులాలు వెనుకబడిన తరగతుల సంబంధజంచిన వారని, అ లాంటి బిసి కులాలకు సంబంధించి జిల్లాకు ఒక బిసి భవన్ లేకపోవడం ఎంతో సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఆర్ నాగభూ షణం, రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర గౌడ్, బహుజన యు వసేన రాష్ట్ర అధ్యక్షులు వాల్మీకి చంద్రాచర్ల హరి, సంఘం రాష్ట్ర అధికార ప్రతి నిధులు సంఘాల లక్ష్మినా రాయ ణ, విజయ్ కుమార్, ఈడిగ సంఘం జిల్లా అధ్యక్షులు రామ్మోహన్ గౌడ్, బిసి విద్యార్థి సంఘం అనంతపురం జిల్లా అధ్యక్షులు విష్ణువర్ధన్, జిల్లా ప్రధాన కార్య దర్శి కేశవ్‌కుమార్, నగర అధ్యక్షులు భరత్‌యాదవ్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

## 19న స్కూల్ గేమ్స్ సెలక్షన్స్

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

స్కూల్ గేమ్స్ సెలక్షన్స్‌లో భాగంగా ఉమ్మడి అనంతపురం జిల్లా స్థాయి జూడో 14 ఏళ్లలోపు బాలబాలికలకు ఈ నెల 19వ తేదిన అనంతపురంలోని గుడ్ చిల్డ్రన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సెలక్షన్స్ జరుగుతున్నట్లు అనంతపురం జిల్లా సెక్రెటరీ బి.సుగుణమ్మ, శ్రీ సత్యసాయి జిల్లా సెక్రెటరీ డి.మొరార్జీ యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో సెలెక్ట్ అయినటువంటి క్రీడాకారులు త్వరలో తిరుపతిలో జరగబోయే రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలలో పాల్గొనవలసి ఉంటుందన్నారు. 14 ఏళ్ల లోపల వయసు గల క్రీడాకారులు 1-1-2011 ఆ తర్వాత జన్మించిన వారే ఉండాలన్నారు.

## ఎరుకుల ప్రజా సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శిగా ఉజ్జల హరికృష్ణ నియామకం

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

ఎరుకుల ప్రజా సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శిగా ఉజ్జల హరికృష్ణను నియమిం చినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్య క్షులు సాకే చిరంజీవి పేర్కొన్నారు. నగరంలోని ఆ సంస్థ కార్యాలయంలో మంగళవారం ఈ మేరకు నియామక పత్రాన్ని అందించా మన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎరుకుల ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సాకే చిరం జీవి మాట్లాడుతూ.. ఎరుకుల జాతి అభివృద్ధి కోసం హక్కుల సాధన కోసం ఐక్యత కోసం సంఘాన్ని బలోపేతం చేసే దిశగా కృషి చేస్తున్నా మన్నారు. అందులో భాగంగా సంఘాన్ని విస్తరించడం కోసం యువతకు కమిటీలలో ప్రాధాన్యత కల్పిస్తు న్నామన్నారు. నూతనంగా నియమితులైన కార్యదర్శి సంఘాన్ని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. కార్యక్రమంలో పలువురు ఆ సంఘం నేతలు పాల్గొన్నారు.



ఉజ్జల హరికృష్ణ నియామక పత్రాన్ని అందజేస్తున్న సాకే చిరంజీవి

## నిరాశ్రయునికి ఆశ్రయం కల్పించిన సాయిట్రస్ట్

అనంతపురం ఓల్డ్‌టౌన్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

అనంతపురం జూనియర్ కళాశాల వద్ద నిదాదరణకు గురైన వృద్ధుడు చాలా రోజు లుగా ఎండకు ఎండుతూ ఇబ్బంది పడుతుండగా ఈ విషయాన్ని స్థానికులు సాయిట్రస్ట్‌కు సమా చారం అందించగా వెంటనే అక్కడికి చేరుకున్న సాయిట్రస్ట్ బృందం విజయ సాయికుమార్, నారాయణనాయక్, రాఘవేంద్ర ఒన్‌టౌన్ పోలీసుస్టేషన్‌కు సమాచారం అందించి పోలీసుల సహకారంతో అక్కడి నుండి అతన్ని గొట్నూరులోని బెరాక వృద్ధాశ్రమానికి తరలించారు.



వృద్ధున్ని ఆటోలో తరలిస్తున్న దృశ్యం

## వంట నూనె విక్రయదారులపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల ఆకస్మిక తనిఖీలు

అనంతపురం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త ప్రతినిధి

అనంతపురం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మునిరామయ్య ఆదేశాల మేరకు అధికారులు లీగల్ మెట్రాలజీ అధికారి, అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ ఆఫీసర్‌లతో కలిసి అనంతపురం జిల్లా, టౌన్‌లో శ్రీగాయత్రి ఆయి ల్ అండ్ రైస్ మిల్, బుక్క రాయ సముద్రం, ఎం/ఎస్ జెమిని ఎడిబల్ అండ్ ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్ గుత్తి రోడ్, అనంతపురం, శ్రీ వెంకట రమణ ఆయిల్ ఎంటర్‌టైనెస్, సుభాష్‌రోడ్ అనంతపురంలపై కేంద్రాలలో తనిఖీలలో తూనికలు, కొలతల నిబంధనలను సక్రమంగా పాటించనందున ఎల్‌ఎం యాక్ట్ 2009 అండ్ 2011 మేరకు కేసులను నమోదు చేసి 25000 జరిమానా విధించారు. తదుపరి ఆహారం తనిఖీ అధికారులు ఎఫ్ ఎస్ఎస్ యాక్ట్ 200 6 మేరకు కేసులు నమోదు చేసి నాణ్యత పరీక్షల కొరకు నమూనాలను సేకరించి నాణ్యత పరీక్షా కేంద్రముకు పంపారు. తదుపరి విజి లెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ ఎం.ముని రామయ్య, డీలర్‌లను ఉద్దేశించి పండుగల సమయములో నూనెలను అక్రమంగా నిల్వ ఉంచి కృత్రి మ కొరతను కల్పించి ఎక్కువ ధరలకు అమ్మిన, నిల్వ ఉంచినా ఆసి యాక్ట్ 1955 ప్రకారం చట్టపరమైన చర్యలను తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.



తనిఖీలు నిర్వహిస్తున్న విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు